ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!

- హస్తానికి ఓటేస్తే కష్టాలు కొనితెచ్చుకున్నట్లే..
- 3 గంటల సరఫరా ఏ మూలకూ సరిపోదు
- 10 హెచ్‌పీ మోటర్లతో ఆర్థికభారం తప్పదు

- రేవంత్‌రెడ్డి.. నువ్వొద్దు..
నీ కరెంట్ వద్దంటున్న ఉమ్మడి జిల్లా రైతులు



కరెంటు 'షాక్' ఇస్తాం

ఓటుతో బుద్ధి చెబుదాం..

భూమాత వస్తే దళారులదే రాజ్యం..

రైతుల శ్రేయస్సు కోసం సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ధరణిని కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రద్దు చేసి భూమాత పోర్టల్ తీసుకొస్తానని చెబుతున్నది. ధరణి పోర్టల్‌ను తీసేస్తే మళ్లీ దళారులు రాజ్యమేలుతారు. ప్రతి గ్రామంలో మధ్యవర్తులు పుట్టుకొచ్చి భూములకు సంబంధించిన పనులకు ఇష్టారీతిన డబ్బులు దండుకొనే పరిస్థితి ఏర్పడుతుంది. పటేల్, పట్వారీల కాలం నాటి పరిస్థితులు వస్తాయి. భూములు గోల్‌మాల్ అవుతాయి. ధరణి వ్యవస్థ ఉన్నందుకే మా భూములు భద్రంగా ఉన్నాయి. ఎలాంటి పైరవీలకు తావు లేకుండా రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. కాంగ్రెసోళ్లు భూమాత పోర్టల్‌లో మళ్లీ అన్ని కాలమ్స్ పెడతామంటున్నారు. అలా చేస్తే దళారులు, పెత్తందారులు, అధికారులు ఏం చెబితే అదే చేయాల్సి వస్తుంది. ధరణి తీసేస్తే అవినీతి, అక్రమాలు జరుగుతయ్. ఒకరి భూమి మరొకరు ఆక్రమించుకొని రికార్డులను మార్చుతరు. రేవంత్‌కు రైతుల బాధలు పట్టవు. కాంగ్రెస్‌ను నమ్ముకొంటే రైతులు ఆగం అయితరు. సీఎం కేసీఆర్ రైతుల పక్షపాతి. ముచ్చటగా మూడోసారి కేసీఆరే సీఎం కావాలి.

- సంజీవరెడ్డి, రైతు, సింగారం, నారాయణపేట జిల్లా

రైతులపై కక్ష కడుతున్న రేవంత్..

రైతు తన భూమిని కౌలుకిస్తే అనుభవదారు కాలంలో కౌలు రైతు పేరు వచ్చేది. పన్నెండేండ్లు కౌలు చేస్తే ఆయనకు హక్కులు వచ్చి భూమిని పట్టా చేయించుకునే అవకాశం ఉండేది. కానీ ధరణి వచ్చాక అనుభవదారు కాలం తీసేశారు. దీంతో పట్టాదారు పొలాన్ని కౌలుదారు, వేరేవాళ్లు పట్టా చేసుకోనిక్కి రాదు. పట్టాదారు వ్యాపార, ఉద్యోగాల కోసం దూర ప్రాంతాల్లో ఉన్నా.. వారి భూమి భద్రంగా ఉంటున్నది. ఇది వచ్చాక భూతగాదాలు కనిపిస్తలేవు. బ్యాంకు లోన్ తీసుకోవడానికి సులువైంది. కాంగ్రెస్ నేతలు పట్వారీ వ్యవస్థను తీసుకొస్తామని చెబుతున్నారు. మళ్లా పాత పద్ధతి వస్తే రైతుల గోసలు వర్ణణాతీతం. గతంలో భూములకు సంబంధించి పాస్‌బుక్‌లు, పహాణీలు కావాలని రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగినా లాభం లేకపోయేది. డబ్బులు తీసుకొని కూడా ఇబ్బందులు పెట్టేవారు. ధరణి వచ్చాక నేరుగా మీ సేవా కేంద్రాల్లో పహాణీలు తీసుకుంటున్నాం. రిజిస్ట్రేషన్ చేసిన వెంటనే పాసుబుక్కును పొందుతున్నాం. ధరణి రాక ముందు రిజిస్ట్రేషన్ ఒకసారి.. మ్యూటేషన్ మరోసారి జరిగేది. దీంతో శానా ఇబ్బందులు పడ్డాం. ధరణి రద్దు చేస్తే రైతుల భూములు ఉన్నయో, పోయినయో తెలియని పరిస్థితి ఉంటుంది. రేవంత్‌రెడ్డికి రైతుల గురించి మాట్లాడే అర్హత లేదు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం పని చేస్తుంది.

- నర్సింహారెడ్డి, రైతు, గున్నక్క గ్రామం, ధన్వాడ మండలం

రైతుల కష్టాలు మళ్లీ మొదటికే..

కాంగ్రెస్ వస్తే మళ్లీ కరెంటు కష్టాలు మొదటికి వస్తాయి. గతంలో చూసినం పంటలు పండించడానికి కరెంటు లేక రాత్రి చేన్ల కాడికి పోయి నీళ్లు పెట్టడానికి పోయినప్పుడు ఎన్ని తిప్పలు పడ్డాం. పాములు, తేళ్లు విషకీటకాలు బారిన పడి ఎంతో మంది చనిపోయారు. నిద్రమబ్బులు మోటర్ ఆన్ చేస్తూ కరెంట్ షాక్‌తో చనిపోయిన ఘటనలు అనేక ఉన్నాయి. ఇప్పుడు ఆ బాధలన్నీ పోయి ఉదయం నుంచి సాయంత్రం వరకు పొలాల వద్ద ఉండి రైతులు వ్యవసాయం చేసుకుంటున్నారు. ఇది కాంగ్రెసోళ్లకు నచ్చడం లేదనుకుంటా.. అందుకే మూడు గంటలు కరెంట్ చాలు. 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలని ఇష్టవచ్చి నట్లు మాట్లాడుతున్నారు. వాళ్లు ఏనాడైనా వ్యవసాయం చేసిన మొఖాలేనా.. ఏది పడితే అది అడ్డదిడ్డంగా వాగుతున్నారు. సీఎం కేసీఆర్ సార్ 24 గంటలు కరెంట్ ఇవ్వడంతోటే యేటా రెండు పంటలు పండించుకుంటున్నాం. ఇక కాంగ్రెస్ వస్తే ఒక్క పంట కూడా పండించుకునే పరిస్థితి ఉండదు. అందుకే సీఎం కేసీఆర్ సార్‌కే మా ఓటు వేస్తాం.

- బర్ల చిన్నహన్మంతు, రైతు, దామరగిద్ద

మూడు గంటలతో ఒక్కమడి కూడా తడ్వదు..

కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కరెంట్ కష్టాలతో రైతుల బతుకులు చిద్రమయ్యాయి. ఈ సారి ఎన్నికల మ్యానిఫెస్టోలో మోసపూరిత హామీలతో రైతులను బుట్టలో వేసుకునేందుకు తిరుగుతున్నారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రైతులకు మూడు గంటల కరెంట్ సరిపోతుందని చెబుతున్నాడు. ఇది హాస్యాస్పదంగా ఉన్నది. కొన్ని బోర్లకు నీళ్లు తక్కువగా ఉంటాయి. 3 గంటల కరెంట్ వస్తే కొద్దిగా నీళ్లు పోస్తుంది. అలా చేస్తే ఒక్కమడి కూడా తడవదు. బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న 24 గంటల కరెంట్‌తో సంతోషంగా వ్యవసాయం చేసుకుంటూ పంటలు పండించుకుంటున్నాం. గతానికి, ఇప్పటికీ పంట దిగుబడి బాగా పెరిగింది. ఉదయం పూట పొలానికి నీళ్లు పెట్టి.. తర్వాత వచ్చి గ్రామంలో పిండి గిర్నిని నడిపించుకుంటున్నాను. బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే వ్యవసాయం, పిండి గిర్నిని కరెంట్ ఇబ్బందులు లేకుండా నడిపిస్తున్న. కాంగ్రెస్ పార్టీ మోసకారి మాటలు నమ్మే పరిస్థితిలో రైతులు సిద్ధంగా లేరు. రైతుల సంక్షేమం కోసం పనిచేసే సీఎం కేసీఆర్‌తోనే రైతుల బతుకులు బాగుంటాయి.

- దావని ప్రతాప్‌రెడ్డి, రైతు, తిర్మలాపూర్ గ్రామం, రాజాపూర్

పైరవీకారులొద్దంటే.. కాంగ్రెస్ వద్దు..

నాకు ఐదెకరాలు ఉన్నది. మా కుటుంబానికి వ్యవసాయమే ఆధారం. ధరణి రాకముందు పొలం ఎవరి పేర పట్టా ఉందో తెలియకపోయేది. గతంలో భూమి రిజిస్ట్రేషన్ చేసుకుంటే మ్యుటేషన్ కోసం తాసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగేవాళ్లం. నాయకుడినో, పైరవీకారుడినో పట్టుకొని ఆఫీసుకు పోతే పనయ్యేది. పైసలు ఖర్చయ్యేటివి. ధరణి వచ్చినంక ఎవరి భూమి ఎంత ఉందో ఆన్‌లైన్‌లో ఇట్టే తెలిసిపోతున్నది. నేను ఆర్నెళ్ల కిందట ఎకరం పొలం కొన్నాను. స్లాట్ బుక్ చేసుకొని ఆఫీసుకు పోతే పది నిమిషాల్లో రిజిస్ట్రేషన్ అయ్యింది. మూడు రోజుల్లోనే నేరుగా ఇంటికే పాస్‌పుస్తకం వచ్చింది. పైరవీకారులు లేకుండా రూపాయి ఖర్చు లేకుండా భూమి నా పేర మారింది. ధరణి ద్వారా దళారీలు లేకుండానే రైతుబంధు అందుతుంది. ధరణి తీస్తే రైతులు నట్టేట మునిగినట్టే.. మళ్లీ పైరవీకారులొస్తారు.

- రఘు, రైతు, నాగసాల గ్రామం, జడ్చర్ల మండలం

మాకు 'భూమాత' గొడవలు వద్దు..

కాంగ్రెసోళ్లు ధరణి పోర్టల్‌ను రద్దు చేసి రైతులను దోచుకోవాలని చూస్తున్నారు. భూమాత వస్తే రైతులు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిందే. పటేల్, పట్వారీ వ్యవస్థతో భూములు తారుమారయ్యే అవకాశం ఉంటుంది. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ధరణి తొలగిస్తామనడం అనూహ్యం. ధరణి రాకిత్యం. రైతు తోనే రైతులకు మేలు జరుగుతుంది. భూమాతతో రైతులు పాతాళానికి పడిపోవడం ఖాయం. కాంగ్రెస్ పాలనలో రైతులు పడ్డ కష్టాలు అన్నీ ఇన్నీ కావు. గ్యారెంటీ స్కీంలు పేరిట ఎన్నికల్లో గెలిచేందుకు కాంగ్రెస్ కుయుక్తులు పన్నుతున్నది. ఈ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలి. ఎనుకటి లెక్క చేతిలో రాసే పట్టాలైతే అవకతకలు జరుగుతయి. రైతులు ఆగమవుతరు. పటేల్, పట్వారీ వ్యవస్థ ఉన్నప్పుడు ఎవరి భూములు ఎవరికి రాశారో తెలియదు. కాస్తులో ఒకరు, పట్టాలో ఒకరు ఉండడంతో గొడవలు జరిగేవి. ధరణి వచ్చాక అటువంటి సమస్యలేవీ లేవు. రెవెన్యూ రికార్డులు భద్రంగా ఉన్నాయి.ఒక వ్యక్తికి ఒకే పాస్ పుస్తకం ఇచ్చారు. ధరణిని రద్దు చేస్తే మళ్లీ పాత రోజులు వస్తాయి. గొడవలు పెరుగుతాయి. అందుకే రైతులెవ్వరూ కాంగ్రెసోళ్ల వైపు చూడరు. మళ్లా కేసీఆర్‌నే సీఎం జేసుకోవాలని చూస్తున్నరు.

- రాజు, యువ రైతు, పెద్దలేవళ్లి గ్రామం, బాలానగర్ మండలం

పోర్టల్ పోతే పట్వారీలే..

- ధరణి తొలగిస్తే మళ్లీ పటేళ్ల వ్యవస్థకు బీజం
- రైతులను ఆగం చేసేలా కాంగ్రెస్ ప్రకటనలు
- ఆ పార్టీని నమ్మితే నట్టేట మునుగుడు ఖాయం
- రేవంత్ వ్యాఖ్యలపై కన్నెర్ర చేస్తున్న కర్షకులు

మళ్లీ పాత గోసలు వద్దు..

ధరణి పోతే మళ్లీ పాత రోజులు వస్తాయి. అలాంటి గోసలు మాకొద్దు. ఎన్నో ప్రయాసాలకోర్చి తమ భూముల భద్రత కోసం సీఎం కేసీఆర్ తెచ్చిన ధరణిని తొలగిస్తామని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు. ధరణిని తొలగించాలన్న ఆలోచన వచ్చిన కాంగ్రెస్‌ను ఎన్నికల్లో పాతాళానికి తొక్కేస్తాం. ధరణితో ఎన్నో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. భూములకు భద్రత పెరిగింది. నిమిషాల్లో రిజిస్ట్రేషన్లు అయితున్నాయి. స్లాట్ బుక్ తప్పా ఎవరికీ నయాపైసా ఇవ్వాల్సిన అవసరం లేదు. అదే రోజు ప్రొసీడింగ్ చేతికొస్తుంది. పోస్టులో పాస్‌పుస్తకం నేరుగా ఇంటికి వస్తుంది. ధరణి రైతుల పాలిట వరం. పటేల్, పట్వారీ వ్యవస్థ నలకొల్చి భూ రికార్డులను తారుమారు చేసే సంస్కృతి కాంగ్రెస్ పార్టీది. వారి మాటలు నమ్మితే మొదటికే మోసం వస్తుంది. పైసలిస్తే రికార్డులు మాయమయ్యే రోజులు వస్తాయి. ఎట్టి పరిస్థితిలో ధరణిని తొలగించొద్దు. ఇది చాలా బాగుంది. పూటకో మాట మాట్లాడే వారిని గ్రామాల దరిదాపుల్లోకి కూడా రానీయొద్దు.

- బాలవర్ధన్‌రెడ్డి, వెంకటేర్‌రెడ్డిపల్లి గ్రామం, మహ్మదాబాద్ మండలం

కాంగ్రెస్ వస్తే భూముల గోల్‌మాల్..



రైతుల భూములు గోల్‌మాల్ చేసేందుకు కాంగ్రెస్ నేతలు ధరణిని తీసేసి భూ మాత తీసుకొస్తామని చెబుతున్నారు. మా భూములు ఇప్పుడు ధరణిలో భద్రంగా ఉన్నాయి. రైతులకు ఏ అవసరమున్నా వెంటనే మీ సేవకు వెళ్లి రెండు నిమిషాల్లో తీసుకుంటున్నాం. రైతుల మధ్య కోట్లాటలు పెట్టి.. దళారీ రాజ్యం తీసుకొచ్చే భూమాత మాకొద్దు. అది భూమేతగా మారుతుంది. పట్టా పాస్‌బుక్కుల కోసం రెవెన్యూ అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేసేంత ఓపిక లేదు. మా సీఎం కేసీఆర్ సారు తెచ్చిన ధరణినే మాకు ముద్దు. రికార్డులు తారుమారు చేసి రైతుల భూములకు రక్షణ లేకుండా చేయాలని చూస్తున్న రేవంత్‌రెడ్డికి డిపాజిట్లు కూడా రాకుండా చేయాలి. కాంగ్రెస్ హయాంలో ఏ చిన్న పత్రం కావాలన్నా దళారులను ఆశ్రయించి డబ్బులు పెట్టి తిరిగి, తిరిగి వేసారే వాళ్లం. ధరణిని తీసేస్తే రైతులందరం పార్టీలకతీతంగా ఉద్యమిస్తాం. రైతుల సంక్షేమం కోరే సీఎం కేసీఆర్ వెంటే ఉంటాం. ధరణితోనే రైతులకు రక్ష.

- గోవర్ధన్‌రెడ్డి, రైతు, మరికల్ గ్రామం, నారాయణపేట జిల్లా

10 హెచ్‌పీ మోటర్లు మా జిల్లాలో పది కూడా లేవు..

రేవంత్‌రెడ్డి నీకు వ్యవసాయం తెలుసా? ఊర్ల దగ్గర వ్యవసాయం చేసుకునేటోళ్లు 10హెచ్‌పీ మోటర్లు పెడతారు. అసలు నీకు అవగాహన ఉందా ..? అవగాహన లేక మాట్లాడుతున్నావా..? మూడు గంటలకు కరెంటు ఇచ్చి టెన్ హెచ్‌పీ మోటర్ పెట్టుకోమని అంటున్నావు.. ఇప్పుడు నీళ్లు పుష్కలంగా ఉన్నా మొత్తం మా జిల్లాలో పది మంది రైతుల వద్ద కూడా ఆ స్థాయిలో మోటర్లు లేవు. మీరు చెప్పే లెక్క ఏమిటో అర్థం అయిపోతుంది.. మళ్లీ పాత రోజులు.. కరెంటు లేని రాత్రులు గడిపేలా రైతులను నట్టేట ముంచే వ్యవహారం చేస్తున్నారు. ఇప్పటికే మూడు హెచ్‌పీ, 5 హెచ్‌పీ మోటర్లు నడుస్తున్నాయి. 24 గంటల కరెంటుతో రైతులు ఆనందంగా మోటర్లను ఆన్ చేసుకొని వ్యవసాయం చేస్తున్నారు. 3 గంటల కరెంటు ఇస్తే ఈ మోటర్లు కూడా మూలన పడార్సి వస్తుంది. మీరు ఇచ్చిన మూడు గంటల్లో మోటర్లన్నీ స్టార్ట్ చేస్తే ట్రాన్స్‌ఫార్మర్లు తట్టుకుంటాయా..? సబ్‌స్టేషన్లు ఉంటాయా? 9 ఏండ్ల కింద కరెంటు లేని రాజ్యాన్ని మళ్లీ తీసుకురావాలని ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తుంది. రైతులంతా కలిసికట్టుగా వ్యతిరేకిస్తాం. ఇప్పటికే కర్ణాటకలో ఏం జరుగుతుందో తెలిసిపోయింది. కాంగ్రెస్ అధికారం ఇస్తే మళ్లీ పాలాల దగ్గర కరెంట్ షాక్‌లు, పాము కాట్లే.. ఇక రావద్దు మీ పాలన.

- మల్లు వెంకట్‌శేఖర్‌రెడ్డి, మాచన్‌పల్లి గ్రామం, మహబూబ్‌నగర్ రూరల్ మండలం

పటేల్, పట్వారీల వద్ద చేతులు కట్టుకోవాల్సి వచ్చేది..

పదేండ్ల కింద పటేల్, పట్వారీల ఇండ్ల కాడ పోయి మా భూములు మాకు చూపియ్యమని చేతులు కట్టుకుని నిలబడార్సి వచ్చేది.. మాకు తెల్వకుండనే పాస్‌బుక్‌లో భూమి దిద్దుతుండ్రి.. ఏదన్నా అవసరం ఉండని భూమి అమ్మలి అంటే నీకు భూమి ఎక్కడిది అని దబాయిస్తుండ్రి.. ఎక్కడిది రా భూమి...? ఉంటే సుస్కోపో.. రికార్డ్ సూసి చెప్తా.. పొలం పోయి దున్ని రా.. మా ఇంట్లో జర పని ఉంది చేసేపో అంటుండ్రి.. అన్ని అయిపోయి భూమి మార్చుకున్నికే ముడ్డెల్లు, ఆరు నెలలు టైం పట్టేది.. అయినా ఆఫీస్‌లో లంచాలు ఇస్వందే పని కాకుండే.. కాంగ్రెస్ పెద్దలు మళ్ల ధరణి తీసేసి పటేల్ పట్వారీ వ్యవస్థను తీసుకువస్తాం అంటున్నారు.. మల్ల రైతులు వాళ్ల దగ్గర చేతులు కట్టుకొని నిలబడాలా? మళ్లీ లంచాల రాజ్యం వస్తుంది.. మా భూములు మా కాకుండా పోతాయి.. ధరణి వచ్చాక మా పాస్ బుక్కులు మా దగ్గర ఉన్నాయి. భూమి ఎంత ఉంది అని ఎప్పుడు కావాలన్నా చూసుకునే వెసులుబాటు ఉంది. ఆర్‌వోఆర్లు, పహాణీల కోసం కార్యాలయాల్లో చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు. రేవంత్‌రెడ్డి కుటుంబం పటేల్ పట్వారీలు.. వాళ్ల ఇంటి ముందు కావాలి కాసే జనం ఇప్పుడు లేరని మళ్లీ పాత వ్యవస్థను తీసుకొస్తున్నట్లు కనిపిస్తుంది.. ఇలాంటి వ్యవస్థ మాకొద్దు కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెబుతాం..

- శ్రీనివాస్‌గౌడ్, రైతు, అల్లిపూర్ గ్రామం, మహబూబ్‌నగర్ రూరల్ మండలం

మోటర్లు మస్తు కాలిపోయేటివి..

కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు లో ఓల్టేజీ కారణంగా మోటర్లు మస్తు కాలిపోయేటివి. అప్పుడు మోటర్లు కట్టే పనిలో పడి తినడానికి కూడా టైం ఉండేది కాదు. పంటలు ఎండిపోయి రైతులు ఇబ్బంది పడొద్దని రాత్రి, పగలు మోటర్లు కట్టే పని చేసేవాడిని. రైతులు మోటర్లు కాలిపోయి చేతికొచ్చిన పంట కండ్ల ముందే ఎండిపోతుంటే ఏమీ చేయలేక వారు పడే బాధలు వర్ణణాతీతం. కానీ ఇప్పుడు 24 గంటల కరెంట్ ఇస్తుండడంతో రైతులు ఆనందంగా ఉన్నారు. నేను మోకానిక్ కంటే ముందు రైతును. నాకు మోకానిక్ పని ఉన్నా లేకున్నా వ్యవసాయం చేసుకొని హాయిగా బతుకుతాను. లోఓల్టేజీ సమస్య తీరడంతో మోటర్లు కాలిపోతలేవు. నిరంతరం నీళ్లు తోడి పంపులు మాత్రమే రిపేర్‌కు వస్తున్నాయి. అప్పటికీ ఇప్పటికీ చాలా వ్యత్యాసం ఉన్నది. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మళ్లీ రైతులకు కరెంట్ సమస్యలు వచ్చినట్లే. ఈ మధ్య రేవంత్‌రెడ్డి రైతులకు మూడు గంటలు కరెంట్ సరిపోతుందని చెబుతున్నాడు. ఇది హాస్యాస్పదంగా ఉన్నది. 3 గంటల కరెంట్ వస్తే కొద్దిగా నీళ్లు పోస్తుంది. అలా చేస్తే ఒక్కమడి కూడా తడవదు. బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న 24 గంటల కరెంట్‌తో సంతోషంగా వ్యవసాయం చేసుకుంటూ పంటలు పండించుకుంటున్నాం. గతానికి, ఇప్పటికీ పంట దిగుబడి బాగా పెరిగింది. ఉదయం పూట పొలానికి నీళ్లు పెట్టి.. తర్వాత వచ్చి గ్రామంలో పిండి గిర్నిని నడిపించుకుంటున్నాను. బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే వ్యవసాయం, పిండి గిర్నిని కరెంట్ ఇబ్బందులు లేకుండా నడిపిస్తున్న. కాంగ్రెస్ పార్టీ మోసకారి మాటలు నమ్మే పరిస్థితిలో రైతులు సిద్ధంగా లేరు. రైతుల సంక్షేమం కోసం పనిచేసే సీఎం కేసీఆర్‌తోనే రైతుల బతుకులు బాగుంటాయి.

- దావని ప్రతాప్‌రెడ్డి, రైతు, తిర్మలాపూర్ గ్రామం, రాజాపూర్

వ్యవసాయం పడావు పెట్టాలా..?

గంటలు కరెంట్ ఇస్తే సరిపోతుందని, 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలని మాట్లాడుతున్నారు. ఇక్కడి రైతులు 3 హెచ్‌పీ లేదంటే 5హెచ్‌పీ మోటర్లు వాడుతున్నారు. 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలంటే రైతుల కష్టాలు రెట్టింపవుతాయి. కష్టం తెలిసిన సీఎం కేసీఆర్ అధికారంలో ఉంటేనే అందరికీ మేలు జరుగుతుంది.

- హనీశ్‌రెడ్డి, మోకానిక్(రైతు), రాజాపూర్.

రేవంత్‌రెడ్డి మూడు గంటలు కరెంట్ ఇస్తే చాలంటున్నాడు. అలా ఇస్తే వ్యవసాయం పడావు పెట్టాల్సి వస్తుంది. వ్యవసాయం మీద అవగాహన లేక రేవంత్‌రెడ్డి ఇష్టానుసారంగా మాట్లాడుతున్నాడు. కాంగ్రెసోళ్లు వస్తే మాకు నిద్రలేని రాత్రులే గతి. తెలంగాణలో ప్రస్తుతం రైతులం హాయిగా నిద్రపోతున్నాం. హస్తం పార్టీ వారి పాలనలో రాత్రి, పగలు మూడు గంటల చొప్పున కరెంట్ ఇచ్చారు. అప్పటి తిప్పలు మాకు మళ్లీ వద్దు. రేవంత్ రెడ్డికి రైతులందరం తగిన గుణపాఠం చెబుతాం. కేసీఆర్ వచ్చాకే రైతులంతా సంతోషంగా ఉన్నారు. మూడుగంటల కరెంట్ అన్న మాటల్ని కాంగ్రెస్ నాయకులు కూడా తప్పుపడ్డలేరు. అంటే కాంగ్రెస్ వస్తే రైతుకు కరెంట్ చుక్కలు తప్పవు. ఇప్పుడైతే పొద్దున్న తీసుకపోతే సాయంత్రానికి పొలంలో ఉంటది. అడ్డమైన మాటలు విని అత్యాశకు పోయి ఆగం కావొద్దు. రేవంత్ రెడ్డికి వ్యవసాయం గురించి తెల్వదు. మూడు గంటల కరెంట్‌తో ఒక్క పాలు కూడా తడవదు. 10 హెచ్‌పీ మోటర్లు ఎవరు కొనాలి. కాంగ్రెసోళ్లకు రైతులు బాగుపడడం ఇష్టంలేదు. రైతులను ముంచడానికే వాళ్లు మళ్లీ మాపైనరు. మాకు రేవంత్‌రెడ్డి వద్దు.. కాంగ్రెస్ వద్దు.. సంక్షేమం కోరే కేసీఆర్ సారు వెంటే ఉంటాం.

- అనంత్‌రెడ్డి, రైతు, అప్పంపల్లి గ్రామం, మరికల్ మండలం